1976 నల సంవత్సర ఉగాది కథానికల పోటీలో ద్వితీయ బహుమతి రు. 400 పొందిన కథ

# కెవ్వు శ్రీరంగం

కళ్ళముందర ఏవేవో ....
పాత్రల ధణధణలూ
నలుగురూ చేరిన కోలాహలం
వెరైటీ లేని సుప్రభాతాలు.
"వెధవది యింక అరగంట పోయి తెల్లారకూడదూ"-
అన్న ఫీలింగ్ అనుదినం.

ఎండిపోయిన బ్రెడ్.
ముడ్డిలో కొంచెం నీళ్ళ - కాఫీ.
సగం ఆర్పిన నిన్నటి సిగరెట్.
అపాలజీతో మట్టి పట్టిన పటంలోంచి చూస్తున్న లక్ష్మీదేవి —రొటీన్ సైట్.

"యివాళ ప్రక్కింటికి బ్రేక్‌ఫాస్ట్‌కి వెళ్ళవే" కాళ్ళ దగ్గర తచ్చాడుతున్న ఎలికతో పాత డైలాగ్.

'నాయనా రాజూ నీ టర్న్ వస్తూంది రెడీకా' అన్న మొనాటనస్ కాల్. పరిగెత్తుకుంటూ ఆఖరి రెండు దమ్ముల సిగరెట్ ఆర్పేసి—తిరిగివచ్చి, తరువాత కాల్చుకో వచ్చులే, "ఆలస్యం ఏ మాత్రం అయిందంటేనా—అరగంటదాకా కదలడు. తన తర్వాత చెంబు పెట్టుకున్న మహానుభావుడు అనుకుంటూ చిల్లుల అంగవస్త్రంతో పరుగెత్తేడు దొడ్లోకి.

"ఏంటో ఈ ప్రపంచంలో అన్నింటికీ అంక్షలే. ఆఖరికి దొడ్లోకి వెళ్ళాలన్నా...." ఆలోచనల పరంపరలు.

"నాయనా దొడ్డి ఆలోచించుకునేందుకు కాదు బాబూ" అవతలనించి సీతారామయ్య కేక.

"అబ్బ యిక పేపరుతినడం మొదలు పెట్టాడు." అంటూ బయటపడ్డాడు రాజు.

తరవాత బావిదగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు.

"హలో రాజూ" అంటూ నీళ్ళు చేదుతున్న సీత బొక్కెన ధడేల్ అంటూ పడేసి అతనివైపు వయ్యారంగా తిరిగింది.

యిది యిక్కడ కాపు కాచిందన్నమాట తన గురించి. చచ్చాను భగవంతుడా అనుకుంటూ "సీతా బొక్కెన విడిచేశావ్ నీళ్ళలో" అన్నాడు.

"ఈ ఏకాంతంలో కూడా ▮ ధవ బొక్కెన గురించేనా" అంటూ "అబ్బ ఆ చిల్లులుపడ్డ బనీను లోంచి శరీరం కొంచెం కొంచెం కనిపిస్తున్నప్పుడే అంత బాగున్నావు. ఇంక ఆ బనీను కూడా లేకుండా... ...."

"గాయిజా పేం అప్రాచ్యపు పనులు. కొల్లాయిగుడ్డా, చింకి బనీనుతో యిలా తిరుగుతూ ఆడాళ్ళ ముందు పడితే, మా సంసారాలు యింకేం నిలుస్తాయి?" అంటూ అరవైలో పడుతూ నాలుగో పెళ్ళి-పంధొమ్మిదేళ్ళ పడుచును చేసుకున్న సీత భర్త పరంధామయ్య అతన్ని మందలిస్తూ "రావే" అంటూ సీతని బలవంతంగా జబ్బపట్టుకొని యింట్లోకు తీసుకువెళ్ళి పోయాడు—

"అబ్బ వీడికి అనుమానం రాక మరేం చేస్తుంది. యిద్దరు పెళ్ళాలు రెండు సంవత్సరాల్లో పారిపోయారు ఈ యింట్లోంచి – ఈ లోగిళ్ళ వాళ్ళతోనే"

"పోన్లే యివన్నీ నా కెందుకు" అనుకుంటూ బక్కెడు నీళ్ళు ఆ తాడిచెట్టు లోతు బావిలోంచి తోడుకున్నాడు.

ఎదురింటి నారాయణ యింట్లోంచి మూల్గులు – నారాయణ హడావుడిగా యిటూ అటూ తిరిగేస్తున్నాడు. అతన్ని చూసి చిరునవ్వు నవ్వేందుకు రాజు ప్రయత్నించాడు. చిరు చెమట పట్టిన ముఖం - అక్కడ అక్కడ నెరసిన వెంట్రుకలు తన స్వాధీనంలో లేకుండా పెరిగిపోయిన వొళ్ళు – బనీను మీద కండువా, నల్ల చింతపండులాంటి మేని ఛాయ. యింట్లోంచి బయటికి – బయట నుంచి యింట్లోకి - యిటూ అటూ కాలు కాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.

ఇంతలో "కెవ్వు" మన్న - కంఠం- ఆతృత హెచ్చయిన నారాయణతో, లోపల్నించి మంత్రసాని వచ్చి ఏమో చెప్పింది. బ్రెడ్డులా పొంగిపోయిన నారాయణ వరండా అంతా పరుగెడ్తున్నాడు. అప్పటి దాకా అతని దృష్టికి ఆనని తన దగ్గరకు పరిగెత్తుకొచ్చి "రాజూ నాకూ కొడుకు పుట్టాడు. నువ్వు తొందరగా తెమిలితే నేను బిడ్డకు నీళ్ళు తోడుకోవాలి" అన్నాడు హడావిడిగా.

"అబ్బ మొత్తం మీద సాధించాడే. తొమ్మిది కాన్పుల్లో నారాయణ భార్య వరుసగా ఆడకూతుళ్ళను కంటూనే ఉంది. అలా కనీ కనీ ఎముకల పోగు అయింది. ఇంక కాన్పు అయిందా యిక బ్రతకదు" అన్నారు ధర్మాసుపత్రి డాక్టరు.

"ఏమండీ నేను మిమ్మల్ని చాలా నిరుత్సాహపరచాను ప్రతీ సారీ యిలా ఆడపిల్లలనూ కని. నేను చచ్చినా ఫర్వాలేదు. మీకు మాత్రం కొడుకునే కంటాను, ఈ సారి ప్రయత్నించండి తిరిగి," అంటూ తొమ్మిదో కాన్పునుంచి ప్రాణాలతో బయటపడ్డ నారాయణ భార్య, బ్రతిమాలుకునేదట రాత్రిపూట భర్తతో —

ఈ సంగతి యింట్లో అద్దెకున్న వాళ్ళందరికీ తెలుసు. అందరూ రిజల్ట్సు కోసం ఎదురు చూడసాగారు – అక్కడ ఆ గదిలో ఆమె నొప్పులు పడుతూంటే, నారాయణ హడావుడి చూసి అబ్బ నారాయణ జయించాడు నారాయణకూ జై" అంటూ అతని చుట్టుముట్టారు.

నారాయణ యిల్లు రెండు గదులు

మాత్రమే. అందులో ఒకటి వంటిల్లు. రెండోది బెడ్‌రూం అనొచ్చు. అతని తొమ్మిదిమంది అబ్బాయిలూ ఉక్కు ముక్కల్లా ఉంటారు. రంగు. శరీర దృఢత్వం—చూసిన వాళ్ళంతా "తండ్రి పోలికే" అంటారు.

అప్పుడప్పుడు తనకి కనిపిస్తుండే వారు ముఖ్యంగా రాత్రిళ్ళ తను యింటికి ఆలస్యంగా వచ్చినప్పుడు చలికాని-వాన కాని-గుమ్మం అవతల పడుకున్న పిల్లలు. యింట్లోచేరి తలుపులు మూసుకున్న తల్లి తండ్రులూ.

ఒక్కోసారి చలిలో వణికే ఆ పిల్లల్ని చూస్తే గుండెలు మండిపోయేవి. తన లాగే అందరూ మండిపడ్డవారే మొదట్లో. కాని, రాను రాను అలవాటుపడిపోయారు. వాళ్ళను యిదేం యిప్పుడు బాధించడం లేదు.

నారాయణ చిన్న కొట్టు యజమాని. పదేళ్ళ క్రిందట- ఈ యిల్లంతా కొనేద్దాం అనుకున్నాడు. కాని ఆ కొనదల్చుకున్న డబ్బుతో- కొడుకు పుట్టాలని ఎన్నో దేవుళ్ళకు ముడుపు చెల్లించడం- ఎందరో స్వాములకు పాదపూజలు చేయించడం- శాంతులు చేయించడం- వీటితోనే ఖర్చు పెట్టాడు.

ఆఖరికి అతనికి మిగిలింది ఆడ కూతుళ్ళే.

పొరుగింటి పెద్దమ్మ నారాయణ యింట్లోకి అడుగు పెట్టి యింక రాగాలు అందుకుంది. పెద్దమ్మ నోరు ముందు మైకు కూడా దిగదుడుపే. ఆమె నోరు విప్పితే చాలు- లోగిళ్ళ వాళ్ళంతా చెవులు మూసుకున్నా వినపడుతుంది.

ఆమె గుండెలు బాదుకుంటూ రాగాలు తీస్తుంటే బావి దగ్గిర బొక్కెనతో నిలబడ్డ నారాయణ యింట్లోకి తుపాకీ గుండులా పరిగెత్తాడు.

లోపలికెళ్ళి బయటికి వస్తూ "అంతా అయిపోయింది రాజూ నాదేవి నన్ను విడిచి వెళ్ళిపోయింది" అంటూ బావి గోడకు తల బాదుకోవడం మొదలుపెట్టాడు. గట్టిగా గుద్దుకున్నాడేమో— అసలే పాతగోడ — ఆ అదురు భరించలేక ఒక యిటుక పెల్ల బావిలో పడి ఫట్ అంటూ శబ్దం చేసింది.

"ఎంత పట్టుకున్నా అది లేని నేను ఎందుకు? చచ్చేదాకా యిలా తల బద్దలు కొట్టుకుంటాను." అంటూ పాత బావి గోడ మీదకు ఎగిరి ఎగిరి వెళ్ళడం ప్రారంభించాడు.

"నాయనా నీ తల బద్దలుకాదు కానీ ఈ గోడ కూలడం ఖాయం. అయినా పురుడుపోసుకున్న నెలకే నెల తప్పడం- ఈ చోద్యంఎక్కడైనా,ఎవరైనావిన్నారా? అలా వొక్కసారి కాదు పది సార్లు. నీవు పెట్టే పులుసు అన్నానికి వాపురాక యింకేం చేస్తుంది" అంటూ అందాం అనుకున్నాడు. "పోన్లే! నోరు ఎందుకు జారడం" అనుకుంటూ తనూ యింకో పది మంది కలసి పట్టుకున్నారు.

అందరూ వచ్చి పరామర్శ చేసి వెడుతున్నారు నారాయణని.

తనేమో తన గదిలో కూర్చున్నాడు తలుపు దగ్గరగా వేసి.

ఈ రోజు ఆదివారం కాబట్టి నయం అయింది. అదే మరో రోజు అయితేనా — తొమ్మిది దాటితే ఒక మగపురుగు ఉండదు. అందరూ పనిలోకి పోయేవాళ్ళే.

ఇంతలో తలుపు మెల్లగా తెరుచుకుంది.

"సీత."

"అమ్మా తల్లీ వచ్చేశావా!" అన్నాడు బాధతో.

"వచ్చేశాను రాజూ, ఆ ముసలాడితో, నారాయణ భార్య శవం చూసి వస్తానని చెప్పి యిలా వచ్చేశాను. అంటూ దగ్గరగా వచ్చి ముఖంలో ముఖం పెట్టబోయింది.

"ఎంతకు తెగించేశావు తల్లీ" అని అనుకొని, చూడు సీతా! గది తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. ఈ సమయంలో ఎవరేనా తోసుకువచ్చారంటే."

అయితే ఉండు నేను తలుపు గొళ్ళెం పెట్టి వచ్చేసాను" అంటూ కదలబోయింది.

రాజు సీత చెయ్యి పట్టుకుని ఆపుతూ, "తల్లీ ఈ రోజు ఈ లోగిల్లో చావుపెట్టుకొని మనం యిలా చేస్తే బాగుండదు" అన్నాడు!

మళ్ళా యిలాంటి ఛాన్సు రాదు రాజూ. మా ముసలాడు రానీడిలా. ఎప్పుడూ ఉంటాడు. ప్లీజ్" అంటూ చేయిపట్టుకోబోయింది.

ఇంతలో తలుపు ధళ్ళున తెరుచుకుంది. సీత మొగుడు వొణుకుతూ లోపలికి ప్రవేశిస్తూ "యిదేనా నీ పరామర్శ. నాకు తెలిసే నీలాంటి వాళ్ళ సంగతి- అయినా అనుభవం మూడు పెళ్ళిళ్ళ అనుభవమే" అంటూ జుత్తు పట్టుకొని బరబర యీడ్చుకుపోయాడు.

ఒక నిముషం తరువాత పరంధామయ్య తలుపులు గట్టిగా శబ్దం చేస్తూ మూసుకొన్నాయి.

లోపల నుంచి సీత పెడబొబ్బలు. పాపం పరంధామయ్య కోపం వస్తే రూళ్ళ కర్రతో కొడ్తాడు.

రెండు మూడుసార్లు తను సీత వంటి మీద దెబ్బలు చూశాడు. అంతకంటె అధ్వాన్నం అప్పుడప్పుడూ వాతలుకూడా పెడ్తాడు, తనకు చూపించి ఏడ్చింది.

ఎవరేనా ఆ పిల్లను కొంచెం అభిమానిస్తే చాలు సులభంగా నమ్మేస్తుంది. "ఈ పిల్ల వీడితో యిక ఉండదు. ఎవరితోనో పారిపోతుంది. దొరికిన డబ్బు చేత బుచ్చుకొని" అనుకున్నాడు. సీత గట్టిగా అరచింది. ఈ రోజు వాతలుకూడా పెడ్తునట్టున్నాడు. కళ్ళ నీరు తిరిగింది. మిగిలిన యింట్లో వాళ్ళు సీత నారాయణ భార్య గురించి ఏడుస్తున్నా రనుకుంటున్నారేమో. తెరిచిఉన్న తలుపులోంచి నారాయణ యింట్లోకివచ్చి "రాజూ రాజూ" అన్నాడు. పరధ్యానంగా ఉన్నతను "ఊ" అన్నాడు ఆలోచనలనించి మేల్కొన్న వాడిలా.

"చూసేవా రాజూ. నా భార్య ఎంత మందిని ఏడిపించి వెళ్ళిపోయిందో. అదంటే అందరికీ అంత ప్రేమ. ముఖ్యంగా సీతకు అది అంటే ప్రాణం."

"సీతంటే ప్రాణం నీకా,నీ భార్యకా!" ఒక అమావాస్యరోజు ఆర్నెల్ల క్రిందట వీడు కొట్టు కట్టేసి వస్తున్నాడట. లోగిలిలోకి వస్తూంటే - సీత బయటకుపోతూ కనపడింది. చీకట్లో ఎవరూ చూడరుకదా అని గబుక్కున చేయిపుచ్చుకుని— మీదకు లాక్కున్నాడట. ముద్దు పెట్టుకుందామని. ఆమె అరిచింది. ఇంక చూడాలి ఒకే ఒక పరుగు. పరంధామయ్య కాలు జారి పడబోయి ఆమెని చేరుకొని ఏంటీ?" అన్నాడు వగరుస్తూ.

"భయపడ్డాను" అంది.

ఆ మర్నాడే బ్యాట్రీ కొని యిచ్చేశాడట.

తర్వాత ఈ సంగతి సీతే చెప్పి విరగబడి నవ్వింది. గతం తలచుకుంటూంటే సీత ఏడ్చి ఏడ్చి పిచ్చిదయిపోతూంది బాబూ. ఏంటో భగవంతుడు మా ఇంట్లోని వెలుగే ఆర్పేయాలా" అన్నాడు.

"ఇంతకూ మీ బాబు ఎలా ఉన్నాడు" అన్నాడు తను మాట మార్చాలి అనే ధోరణిలో.

"అర్భకుడు రాజూ. అంతా ఆ తల్లి పోలికే. ఏదో దాని జ్ఞాపకంగా-యిక నన్ను వీడిలోనే చూసుకోండి అన్నట్టు వాడిని విడిచి ఈ లోకాన్ని దాటేసింది!" అంటూ భోరుమన్నాడు.

"అబ్బ యితనితో ఏం మాట్లాడినా చివరికి భార్యా మరణానికే పట్టుకొస్తాడే" అనుకుంటూ "నారాయణా, నీవు యిలా బేలవయితే ఆ చిన్నపిల్లల గతేంకాను? వాళ్ళను చూసి అయినా ధైర్యంగా ఉండాలి ఇకముందు జరిగే కర్మకాండ గురించి ఆలోచించాలి" అన్నాడు.

"అందుకే రాజూ నీ దగ్గరకి వచ్చింది. ఒక్క మూడొందలు సర్దేవంటే ఒక నెలలో యిచ్చేస్తాను."

"ఉండు!" అంటూ గోడమూలకు వెళ్ళి ట్రంకు తెరిచి పర్సు తీశాడు. పర్సు ఖాళీ.



ఇందులో మూడు వందలు ఉండాలే! తను నెలనెలా కడుపు మాడ్చుకొని సంవత్సరం నిలవచేసిన సొమ్ము. ఆ మూడు వందల గురించి తను ఎంత కష్టపడ్డాడో తనకే తెలుసు. కాఫీ త్రాగకుండా కూర్చొన్నాడు. అన్నం బదులు రొట్టెముక్కతో కడుపు నింపుకొని—కూడవేసుకున్న డబ్బు, కళ్లు తిరుగుతున్నా-బస్సెక్కకుండా కాలినడకనే ప్రయాణంచేసి దాచిన డబ్బు. తను బాధతో కూడబెట్టిన డబ్బు! అది ఎవడు తీసుకున్నాడు? ఈ యింట్లో అందరూ మంచి వాళ్ళలాగే కనపడ్తారు. మరెవరన్నా. అందరూ తనకంటే ఎక్కువ ధనార్జనాపరులే. ఇదంతా ఆ స్వామి పనే అయి ఉండాలి. తను బావి దగ్గర ఉన్నప్పుడు రెండుమూడు సార్లు తనగది దగ్గర తచ్చాడటం చూశాడు.

మనిషి పైజామా, కుర్తా ధరిస్తాడు. ఆరడుగుల ఎత్తు. దట్టమైన మీసాలూ – యిప్పుడే మిలిట్రీలో సెలవు అయినట్టు ఉంటాడు. కాని నిజానికి మిలిట్రీ నించి పారిపోయి వచ్చి చిన్న టీకొట్టు నడిపించుకుంటున్నాడు. రోజుకి ఎంత లేదన్నా పదిహేను రూపాయలు సంపాదిస్తున్నాడు. ఎప్పుడూ కారాకిళ్ళీ నములుతూ కనపడ్తాడు కొట్లో.

, అతనికే, తనంటే గుర్రూ ద్వేషం —

ఇంట్లో దిగిన క్రొత్తల్లో - రోజూ రాత్రో లేక ఉదయమో తనదగ్గిర కష్టం సుఖం వెళ్ళబోసుకుంటూండేవాడు.

"ఏంటో రాజూ. ఎంత సంపాదించినా ఏం లాభమోయ్. ఈ జీవితంలో ఒక సుఖమా సంతోషమా. అదేమో ముగ్గురు పిల్లల్నికని మంచం ఎక్కింది పక్షవాతంతో. పైగా గుండెజబ్బుది. నాకు సరదాలంటూ ఉంటాయిగా, పగలంతా కష్టపడి రాత్రి యింటికి వచ్చి ఒక ప్రక్క పక్షవాతం వచ్చిందాంతో ఏం సుఖపడమంటావోయ్. నీవే చెప్పు?"

"పాపం స్వామి అన్న మాట కూడా యదార్థమే! ఆమె మంచంలోంచి కదలలేదు. నోట మాటకూడా పడిపోయింది. ఉండే ఒక్క చేయితో సంజ్ఞలు చేస్తుంది. రెండేళ్ళయింది కాన్పులో బ్లడ్ ప్రెషర్ వచ్చి అలా అయింది."

"మరి యింకెవర్నయినా పెళ్ళి చేసుకోకూడదూ?"

"ఒక పెళ్ళాం బ్రతికి ఉంటే మరొకర్ని ఎలా చేసుకుంటానోయ్. నీవే చెప్పు. అయినా దానిపేరు మీద పది ఎకరముల పొలం ఉందోయ్, నేను గాని మరొకర్ని పెళ్ళిచేసుకుంటే గోవిందా. నువ్వు పెళ్ళి అంటున్నావు నేను యింకో ఆడ పిల్లవైపు కన్నెత్తి చూశానని తెలి


నందా అది ఉపకరింటుందా? అయినా దానికి తెలియకుండా ఏదో చేస్తున్నా అనుకో. కాని అదిమాత్రం తెగ ఖర్చుతో కూడుకున్న పని. ఈ చిన్న కిళ్ళీకొట్టు మీద అంత డబ్బు ఎక్కడ పెట్టగలను? ఇప్పటికే సరదాల కంటూ వొక మూడు వేలు అప్పుచేశాను. వాటిమీద వడ్డీయే రెండు వేల యింది. కాదోయ్ లాభం లేదు" అన్నాడు.

"నీ తల రాత నువ్వే అనుభవించు" అన్నాడు రాజు.

నెల రోజులు గడిచిన తర్వాత ఒక రోజు స్వామి "చెప్పుకుంటే తల తీసేసి నట్టుందోయ్, నా భార్యకు రెండో నెల అన్నాడు దీనంగా.

"కంగ్రాట్యులేషన్" అన్నాడు తను.

నీకు నవ్వులాటలా ఉందికదూ. చెయ్యి లేదు, కాలులేదు, కూర్చోలేదు, పడుకో




లేదు. అటువంటిదానితో ఛీ. ఛీ. ఈ కోరికలు ఉన్నాయి చూడు— యివి నశించాలోయ్— లేకపోతే ముగ్గురు పిల్లల తండ్రిని-ఆ పక్షవాతం వచ్చినదానికి మళ్ళీ కడుపేంటోయ్. దానికి మాత్రం బుద్ధుండొద్దూ. నలుగురూ తెలుసుకుంటే నవ్వులపాలవుతాం, అని నన్ను రాత్రి పూట దగ్గరకు రాకుండా ఆ ఉన్న వొక్క చేయితోనే తోసేయొచ్చు కదా?" దాని కళ్ళల్లో రా అన్న భావం తప్పితే వొద్దు అన్నముక్క కనపడదోయ్. పోనీ దేవుడు యిస్తూంటే మనం మాత్రం ఎలా వద్దంటాం."

"అదంతా తర్వాతగానీ ఏదైనా ఉపాయంవుంటే చెప్పు"- అన్నాడు.

"నేనే పెళ్ళికానివాడ్ని. నేనేం సలహా యివ్వగలను" అన్నాడు తను.

"అలా అని కొట్టి పారేస్తే ఎలా చెప్పు. ఏదైనా ఆలోచింపవస్తే" అంటూ కొట్టుకి వెళ్ళిపోయాడు.

మూడు రోజుల తరువాత స్వామి దీపంలా వెలుగుతున్న ముఖంతో "పది రూపాయలు పోతే పోయింది కాని బలే మందిచ్చిందోయ్. మందిచ్చిన రెండు గంటల్లో- దూరం అయిందోయ్" అంటూ ఆ రోజు రాజుకి రెండు చేదల నీళ్ళు తోడి పోసేశాడు తనే.

నెలయిందో లేదో మళ్ళా బిక్క మొహంతో "ఏంటోనోయ్ ఈ నెల అయేదాకా దిగులుగా ఉందోయ్. నెల అయి రెండు రోజులు ఎక్కువయింది యింకా కాలేదు" అనేవాడు దీనంగా.

"ఈ నెలనించి చాలా జాగ్రత్తగా ఉంటా. అయినా రాత్రి అయితే ఈ ఒళ్ళు స్వాధీనం తప్పుతుందోయ్. ఎంత కంట్రోలులో పెట్టుకున్నా ఆ క్షణం ఉంది చూశావు-ఊరుకోనివ్వదోయ్" అనేవాడు.

అతనిలో చెలరేగే ఈ ఆరాటం అంతా తనతో క్షుణ్ణంగా చెప్పుకొనేవాడు

"పరలోకప్రైవుప్పుడుఏంటో రాజూ, ఈ ప్రాణానికి పొత్తిగా సుఖం అంటూలేదు. ఉన్న దానితో తృప్తిపడలేక, మనస్సుని చంపుకోలేక చస్తున్నా అనుకో. అందరూ జంటగా ఎంతో ముచ్చటగా హాయిగా రోడ్ల మీద వెళుతూంటే, నా బ్రతుకు చూడు ఎలా అయిపోయిందో? ఎవర్ని అని ఏం లాభంలే నా అదృష్టాన్ని తిట్టుకోవాలి" అనేవాడు.

కొన్ని రోజుల తర్వాత స్వామి హుషారుగా తసపడ సాగాడు. అతను యింట్లో ఉన్నంతసేపూ – మెల్లగా ఈల వేసుకుంటూ బావి దగ్గరే తచ్చాడ సాగాడు.

తను పలుకరిస్తే సంకోచంగా అనుమానాస్పదంగా సంచరించేవాడు.

"ఏంటోయ్ ఏం సంగతి?" అన్నాడు తను ఒకరోజు.

"ఏం లేదు రాజూ" అంటూ నాన్చేడు.

కాని మర్నాడే తనతో ఎంత చెప్పొద్దన్నా అణగద్రొక్కుకోలేక పోయాడేమో "రాజా అది ఉంది చూశావూ – అదే ఆ కిటికీ దగ్గరుంది భ్రమరంలే, త్రోవలోకి పడుతుందోయ్. యింకొక్క వారం రోజుల్లో మనది అయిపోతుంది మొదలు మరీ బెట్టుగా నవ్వితే బిగతీసుకుపోయేదనుకో, కాని యిప్పుడో: నవ్వుకు నవ్వుతోనే జవాబిస్తూంది."

"కాని దాని మొగుడో" అన్నాడు తను.

"మొగుడా వాడు దాన్ని లేవదీసుకు వచ్చేడటలే. యిప్పుడు దీని మీద మోజు పోయినట్టుంది. యింకెవర్తో వలలో పడ్డట్టుంది. అది మన వలలో పడబోతూంది.

"ఇదంతా తప్పుకదూ!" అన్నాడు ఆక్షేపిస్తూ.

"తప్పేంటోయ్, తప్పు; వాడు నిర్లక్ష్యం చేసినంత మాత్రం చేత అలా సంతోషం లేకుండా ఆమె ఎండిపోవడమేనా?"

"ఏమైనా నువ్వు తొందరపడుతున్నట్టున్నావు స్వామీ" అన్నాడు తను- లేదోయ్ నేను విసిగిపోయాను నా భార్యతో. భ్రమరం విసిగిపోయింది. అలక్ష్యంతో మేం యిద్దరం ఒకరి సమక్షంలో ఒకళ్ళు కొంత గుండె తేలిక చేసుకుంటే చాలు.

"కాని ఎవరికైనా తెలిస్తే మీ గురించి."

"అక్కడేనోయ్ నీవు ఉపకారం చేయాలి"

"అంటే" అన్నాడతను.

అదే వీలు చిక్కినప్పుడు మేం యిద్దరం నీ గదికి వస్తాం. నువ్వు యిలా గుమ్మం అవతలకూర్చొని కొంచెంకనిపెట్టుకున్నావా ఈ లోగిలిలో వాళ్ళేంటి ఆ బ్రహ్మతరం కూడా రాదు పమ్మల్ని పట్టేందుకు.

రాజు ఇదంతా నచ్చనివాడిలా ముఖాన్ని చేసుకున్నాడు.

"నీకు పుణ్యం ఉంటుంది రాజూ కాదనకు. ఇద్దరి ప్రేమికుల్ని మాత్రం విడదీయకు" అన్నాడు దీనంగా.

"స్వామీ యిక్కడ అందరూ నన్ను గౌరవస్తునిగా భావిస్తారు. ప్లీజ్ నన్ను యిరకాటంలో పడేసి రేపు ఏమైనాఅయితే తలెత్తుకు తిరగకుండా చేయకు."

"నీ మీదేం రాకుండా ఈ వ్యవహారం ఎంతో జాగ్రత్తగా నడిపిస్తాం నీ కేం కాకుండా నా ప్రాణాలు అడ్డువేస్తా"అంటూ తన జవాబు వినకుండా వెళ్ళిపోయాడు స్వామి.

వారం రోజుల తర్వాత సాయంత్రం

తను పని నుంచి రాగానే భ్రమరం తనకు ఎదురైంది. తన్ను చూసుకుంటూ సిగ్గును అభినయిస్తూ తలొంచుకుని వెళ్ళిపోయింది.

ఆ మర్నాడు అనుకుంటా- తెల్లవారకుండా స్వామి తన గదిలో ప్రవేశించి "ఈ రోజు సాయంత్రం ఏడుగంటలకు బ్రదర్-నేనూ, భ్రమరం—" అన్నాడు.

తను బూటుకాలు దెబ్బతిన్నవాడిలా లేస్తూ "స్వామీ వొద్దు. మీరు యింకెక్కడయినా చూసుకోండి. నా గదిలో మాత్రం వీలులేదు" అన్నాడు.

స్వామి ఎంతో బ్రతిమాలాడు. "బయట ఎక్కడికి తీసుకెళ్ళమంటావ్ బ్రదర్. ఆఖరికి అధమం హోటలయినా పది రూపాయలకు తక్కువరాదు. ఒక్కరోజంటే అనుకోవచ్చు. ఇది రోజూ ఉండే సంతోషమే. ప్లీజ్," అంటూ కాళ్ళు పట్టుకున్నాడు.

"నో!" అన్నాడు తను.

చివరికి విసిగిపోయి కోపంతో పళ్ళు నూరుతూ "నాతో శత్రుత్వం నువ్వు భరించలేవు" అంటూ వెళ్ళిపోయాడు స్వామి.

అప్పుడప్పుడు స్వామి తన్ను క్రూరంగా కళ్ళతోనే నమిలేస్తున్నట్టు చూసేవాడు.

భ్రమరం కూడా తన్ను చూసి మూతి విరుచుకుంటూ వెళ్ళిపోయేది.

రోజు రోజుకి పెరిగిపోయింది వాళ్ళిద్దరిలో తనంటే ద్వేషం. ఇది వాళ్ళిద్దరిలో ఎవరి పనైనా కావచ్చు. లేకపోతే యిద్దరిదీ కావచ్చు. యిన్నాళ్ళుగా తను ఈ లోగిలిలో ఉంటున్నాడు. అందరూ తన్ను మంచివాడు అనేవాళ్ళే. ఆ ధైర్యంతోనే తను పనిలోకి వెళ్ళినప్పుడు తన గది తాళం వేసేవాడు కాడు. గొళ్ళెం పెట్టి వెళ్ళిపోయేవాడు. మరెవ్వరూ తన గది తీసి ఉండరు. తీసినా స్వామికి తప్పితే యింకెవరికీ తెలియదు తను పెట్లో డబ్బు దాచే సంగతి.

తన ముఖం అంతా కళాహీనంగా ఉంది. నారాయణతో యిదంతా చెప్పలేక, "లేదు" అని మాత్రం అనగలిగాడు.

నారాయణ వెళ్ళిపోయాడు.

రాజు క్రింద కూర్చున్నాడు. అతని మనసంతా వికలం అయింది. చిరిగిపోయిన చొక్కా చూసుకున్నాడు. ఒక్కరోజూ తను మంచి చొక్కా ధరించి ఎరుగడు. ఇదంతా దేని కోసం. ఆ ఒక్కరోజు గురించే ఆ ఒక్క రోజు ఇంక రాదు. యింకో సంవత్సరం దాకా రాదు. తన కళ్ళలో – ఆ పెద్ద హోటలు యింకా తిరుగుతూ ఉంది.

రోజూ తన పనిలో నుంచి వచ్చేటప్పుడు ఆ అధునాతనమైన "రిట్జ్" హోటలు ముందుగా వస్తాడు. వస్తూ గుమ్మం దగ్గిర కొంచెం సేపు నిలబడతాడు. అంటమైన కార్లలో అందంగా అల్ట్రా మోడ్రన్‌గా - టిప్‌టాప్‌గా ఆ హోటలుకొచ్చే వాళ్ళు దిగుతారు. వాళ్ళ కారో. టాక్సీయో ఆగగానే అక్కడే కూచున్న గూర్ఖా లేచి సెల్యూట్ చేస్తాడు కారు తలుపు తీస్తాడు. కారులోంచి దిగిన వ్యక్తి ఆ గూర్ఖా చేతిలో ఏ పరకో పెట్టి లోనికి వెళ్తాడు. ఆ హోటలు లోపలి భాగం కొంచెం గాజు అద్దాల్లోంచి కనిపిస్తుంది. ఎర్రగా ఉన్న కార్పెట్. దాని మీద రోజ్‌వుడ్ సోఫాలు - గోడలకు ఏకడో రెంబో ఆయిల్ పెయింటింగ్స్ - వొక మూల రిసెప్షన్ కౌంటర్. అందులో అందంగా ఉన్న అమ్మాయి - వొచ్చిన వ్యక్తుల్ని చిరునవ్వుతో స్వీకరిస్తుంది. వాళ్ళు ఏమో అంటారు. ఆమె నవ్వుతుంది. వాళ్ళు నవ్వుతారు. ఇంతలో తెల్ల యూనిఫారంలో ఉన్న సర్వర్- గ్లాసులో నీళ్లు అందిస్తాడు. స్టైల్‌గా గ్లాసు అతనికి అందిస్తూ జేబులోంచి సిగరెట్ తీస్తాడు. ఆ కౌంటర్ మీద ఉన్న యువతి - లైటర్‌తో వెలిగిస్తుంది - వాళ్ళు ఏదో - అంటూ లోనికి కదిలిపోతారు. ఆ హోటల్ గురించి — తను ఇంకా ఎంతో ఆరా తీశాడు. లోపల ఎయిర్ కండిషన్ రూంలు షవర్ బాత్‌లు - డన్‌లప్ బెడ్‌లూ - సర్వర్‌ని పిలిచేందుకు ఫోన్లు - లలిత సంగీతం వినేందుకు రికార్డ్‌ప్లేయర్స్ - ఎన్నో ఉన్నాయట - అదొక స్వర్గమట. కానీ కూడా ఖర్చుపెట్టని తను ఆ గుర్ఖా చేతిలో పావలా పెట్టి ఒకసారి లోనికి ప్రవేశించాడు.

పాలరాతితో ఉన్నట్టు తెల్లగా ఉంది బాత్‌రూం. అందులో నిలువెత్తు అద్దం, బాత్‌టబ్ - దంతపు రంగులో మెరిసిపోతూంది.

తను గదిలోకి ఒక్కక్షణం వెళ్ళాడు. కాళ్ళు వెన్నమీద నడుస్తున్నట్టనిపించింది. బెడ్‌ని చేతితో తడిమాడు. మెత్తగా పుష్పంలా ఉంది. ఆ రోజు అనిపించింది తను జన్మలో ఒక్క రోజు అయినా ఈ గదిలో గడపాలని అదే హోదాతో.

రోజూ పనినుంచి వస్తూ హోటలు దాటిం తర్వాత అనుకుంటూంటాడు. తనూ ఒక రోజు మూడు వందలతో ఈ హోటల్లో దిగుతాడు.

తన స్నేహితుడు ఒక లాండ్రీవాడు ఉన్నాడు. వాడు "ఒక్కరోజుకి మాత్రం నీకు ఏ బట్టలు కావాలంటే అవి వాడుకో అని" అన్నాడు.

తను సరే అన్నాడు!

తను వాడి దగ్గరనుంచి- **ఫుల్‌సూట్** తీసుకుంటాడు. తన లోగిలివాళ్ళ **దగ్గర** నుంచి బూట్లు, ఎవరివో చలువ కళ్ళద్దాలు ఎరువు తీసుకుంటాడు. జేబులో అందమైన పర్సు. అందులో మూడు వందల నోట్లు. కోటు జేబులోంచి కనపడేటట్టు హాండ్ కర్చీఫ్.

తను టాక్సీలో **దర్జాగా దిగుతాడు** హోటల్ ముందు **గూర్ఖా సలాములు** కొడుతూ వచ్చి కారు తలుపు తీస్తాడు. తను టాక్సీవాడిని అడుగుతాడు చార్జి ఎంతని? వాడు ఎనిమిది సార్ అంటాడు.

"ఇంద చిల్లర ఉంచుకో" అంటూ పది

చిలకను పెంచాడు
కాని తానే పలుకుతున్నాడు.
కుక్కను తెచ్చాడు
కాని తానే మొరుగుతున్నాడు.

గులాబీ మొక్కను నాటాడు
కాని తానే గుచ్చుకుంటున్నాడు,
పోనీ ప్రసవిస్తాడేమో అంటే
ఆపని మాత్రం చేయలేకపోతున్నాడు

నేను కోయిలల్ని పెంచలేదు
అవే తోటలో వాలి పాడుతున్నాయి.
ఎవరేమన్నా వాటి గొంతుల్లో
మధువులోని మాధుర్యం, మత్తూ
ఉన్నాయి

ఆమని రావడం, మామిడిపూయడం
అవంతా అర్థంలేని వాగడం,
ఒక్కమనిషి తృప్తిగా నవ్వినవేళ
వస్తుంది వసంతాల వాల

అందరి ఉగాది వేరు, నా ఉగాది వేరు
నన్ను కొమ్మలు చూపించి నమ్మించలేవు
దుఃఖం, దారిద్ర్యం, క్రౌర్యం
పోయిననాడు
చిగురిస్తుంది నా హృదయపు మోడు.

రూపాయలు యిస్తాడు.

గూర్ఖా సలాములు కొడుతూ హోటల్ తలుపు తెరిస్తే తను మహారాజులా అందులో కాలు పెడ్తాడు. రిసెప్షన్ మీద ఉన్న ఆమె హలో అంటుంది. తను "హాయ్" అంటూ "బేరర్" వాటర్ అంటాడు.

బేరర్ స్వచ్ఛమైన గ్లాసులో- అయిస్ క్యూబులు వేసి తనకి అందిస్తాడు.

గ్లాసు ఖాళీ చేసి-ఆమెతో ఛలోక్తులు ఆడ్తాడు.

అబ్బ మీరు భలే స్మార్ట్ అండీ అంటుంది.

తను గర్వంగా సిగరెట్ తీసి నోట్లో పెట్టుకుంటే ఆమె వెలిగిస్తుంది. తను ఆమె కళ్ళలోకి చూస్తే ఆమె సిగ్గుపడి తల వొంచుకుంటుంది. హుందాగా తను రిజిస్టర్లో రాజా బిజినెస్‌మాన్ బాంబే అని రాస్తే నిజంగా మీరు మహారాజల్లే ఉన్నారండి" అంటుంది.

"నీవు లేకుండానా" అని తనంటే.

"మీరు భలే కొంటెవారే" అంటుంది.

"సీ యు లేటర్ డార్లింగ్" అంటాడు. బేరర్ తనతో తన గది చూపెట్టేందుకు వస్తాడు. గదిలో కాలు పెడుతూనే యింద అంటూఅయిదు రూపాయలు యిచ్చి- "ఒక విల్ పాకెట్-కీప్‌ది చేంజ్" అని "స్ట్రాంగ్ కాఫీ మేకిట్ స్నాపీ" అంటూ బెడ్ మీద పడుకుంటాడు.

తనున్న ఆ ఒక్కరోజు మహారాజులా అందరితో ఆ మనిషిలో ఏం లేని అనే ట్టు చేసుకోవాలని ఉంది.

తను ఆ టబ్‌లో వొంటినిండా సబ్బు పటించుకొని ఆ రిసెప్షనిస్టు గురించి కలలుగంటూ తీయగా గడుపుతూంటాడు -

ఇంతలో - "నాయనా రాజూ శవాన్ని మోసేందుకు ఒక మనిషి తక్కువపడ్డాడు పద" అంది పెదమ్మ.

కలల నుంచి తేరుకుంటూ - ట్రంక్



"ప్రయాణం"

చిత్రం : కె. యస్.వి. ప్రసాద్‌బాబు. (కాకినాడ)

మీద ఉన్న పర్సును వాణికే చేతుల్తో లోనికి కుక్కుతూ ఆమె వెంట బయటికి నడిచాడు.

నారాయణ మహా ఏడుస్తున్నాడు. పెళ్లాం శవంపై పడిపడి ఏడుస్తున్నాడు, అందరూ కలసి అతన్ని లేవనెత్తి అతని చేతికి కుండ యిచ్చారు.

శవాన్ని ఎత్తి యిక బయలుదేరారు రామనామం భజనచేస్తూ.

రోజులు గడిచిపోతున్నాయి. కాని రాజు మాత్రం రోజురోజుకి దిగులుతో కృశించుకుపోతున్నాడు. అతను కళ్ళు మూసినా కళ్ళు తెరిచినా - ఆ హోటలే కళ్ళ ముందు కనపడేది. ఆ రిసెప్షనిష్టే.

నారాయణ భార్యపోయిన పదో రోజు.

రాత్రి ఎనిమిది గంటలు ఎవరి యింట్లో వాళ్ళు భోజనం చేస్తున్నారు.

రాజు బ్రెడ్ కొరుకుతున్నాడు.

దగ్గరగా మూసి ఉన్న తలపులు తెరుచుకున్నాయి. తలెత్తి చూస్తే భ్రమరం "మీరా" అన్నాడు.

అమె నవ్వుతూ "మరెవరనుకున్నారు" అంది.

తడబడతూ లేస్తూ "ఏంటి యిలా వచ్చేరు" అన్నాడు.

"రాకూడదా" అంటూ అతనికి మరీ దగ్గరగా వచ్చి అతన్ని కౌగలించుకుంది.

రాజు భయంతో ఆమెచేతుల్ని విడదీయబోయాడు. ఆమె గట్టిగా రాజును పెనవేసుకొనిపోయి "రక్షించండి" అంటూ అరవసాగింది.

ప్రక్కన ఎక్కడ పొంచి ఉన్నాడో స్వామి దుడ్డుకర్రతో వచ్చి దడేల్, ఢడేల్ అంటూ రాజు వీపుమీద రెండు బాదాడు.

ఈ అరుపులకి ప్రక్కవాళ్ళందరూ చేరారు, "ఏమయిందంటూ" ఏమయిందంటూ. క్రౌర్యంతో తన్ను తానే మరచిపోయిన స్వామిని యిద్దరు పట్టుకుని బలవంతాన్న ఆపి ఏమయిందన్నారు.

"నేను స్వామి భార్యను చూద్దామని ఈ రాజు గుమ్మం ముందు నుంచి వెళుతుంటే ఈ తుచ్ఛుడు నన్ను చేయి పట్టుకొని లాగి బలవంతం చేయసాగాడు. ఈ స్వామిగాని రాకపోయి ఉంటేనా నేను ఏమయేదాన్నో. ఆపద్బాంధవుడిలా నన్ను రక్షించారు" అంది ఏడుస్తూ.

స్వామి గర్వంగా ఛాతీ విరుచుకున్నాడు.

రాజు వీపుమీద తగిలిన దెబ్బలకుసరిగ్గా నిలబడలేకపోతున్నాడు.

"స్వాములవారిలా కనిపిస్తే, రాముల వాడంతటి మంచివాడవనుకున్నాం. నీకిదేంపోయే కాలంరా వెధవా" అంటూ ఎవరో కాలరు పట్టుకొని గదిలోంచి బయటికి లాగారు. తలొకరు తలొక దెబ్బ వేస్తూ -లోగిలి అవతలదాకా లాక్కొచ్చారు మెడపట్టుకొని.

బలంగా దుడ్డుకర్రతో స్వామి కొడితే యింకొకడు రాజుని అవతలకి తోసేస్తూ "పోనీలెండి వాడి పాపానికి వాడిని" అన్నారు.

రాజు వీధిలో పడ్డాడు. తలమీదా, వొంటి మీదా అంతా రక్తమే. అందరు లోపలికి వెళ్ళిపోయారు.

అలా అతను ఎంతసేపు ఉన్నాడో.

ముఖం మీద నీళ్ళు పడితే కళ్ళువిప్పాడు.

"రాజూ."

ఆహ్వానించే స్వరం.

ఆవేదనతో అలసిపోయిన ముఖం.

ఆప్యాయతను వక్కాణించే స్పర్శ-తన నీదేమో.

"రాజూ."

సర్వస్వాన్నీ అర్పించే స్వరం-

మసక వెలుతుర్లో నిరీక్షించే సీత చూపులు-

ఉక్కిరి బిక్కిరి చేసే సన్నివేశం

తను లొంగడు. అధః పతనానికి సిద్ధపడడు.

కళ్ళు మూసుకుని సృష్టించుకున్న అంధకారంతో - అన్ని ఆకర్షణలనీ నరికేసుకుంటున్నాననే తలంపు అయినా ఆ అంధకారంలో అతని ప్రమేయం లేకుండా ఆమె వైపుమొగ్గే అతని శరీరం.

ప్రాన్పడిపోతూ అలానే అశక్తుడయి మనో నేత్రంతో చూస్తూ ఉండిపోయేడు, మరో మాణిక్యం కళ్ళలో దిగజారిపోతూంటే.—

★

డా॥ పి.వి.కె.రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య హస్తప్రయోగం. నరముల బలహీనత, అంగము చిన్నదగుట. శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకుమానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

SUVARNA